క్లుప్తంగా

తహసీల్దార్‌గా స్వాతిబిందు



గార్ల : స్థానిక తహసీల్దార్‌గా కె.స్వాతిబిందు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా కలెక్టరేట్‌లో పని చేసిన ఆమెను స్థానిక తహసీల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ శశాంక ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సైకి సన్మానం



దేవరుప్పుల : ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై కె శ్రవణ్‌కుమార్‌ను బీఆర్‌ఎస్ మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జెరిపోతుల సాయిలు, అధికార ప్రతినిధి సుడిగెల హన్మంతు, తాటిపెల్లి మహేష్, ఉపసర్పంచ్ నగేష్, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, పాముకుంట్ల శ్రీనివాస్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మజహర్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రఫేల్‌రెడ్డి, దొంటికె మహేష్, భాషిపాక కుమార్, కాశబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ ఎస్సైగా సునీల్



గూడూరు : మండలంలోని తార్యతండాకు చెందిన ధారావత్ సునీల్ బుధవారం విడుదలైన ఫలితాల్లో సీఆర్‌పీఎఫ్ ఎస్సైగా ఎంపికయ్యారు. తార్య తండాకు చెందిన ధారావత్ లాలూ–లక్ష్మీ దంపతుల కొడుకు సునీల్ బీటెక్ పూర్తి చేశాడు. గతేడాది వచ్చిన నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకుని అన్నిట్లో రాణించి ఎస్సైగా ఎంపికయ్యాడు.

ప్లాస్టిక్‌పై రాక్షసి వేషంలో ప్రచారం



బయ్యారం : ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేలా మండలంలోని కొత్తపేట, గంధంపల్లిలో పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వేషంలో ఉన్న వ్యక్తితో గురువారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత, ఎంపీడీఓ చలపతిరావు మాట్లాడారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలను చైతన్యవంతం చేసేలా వ్యక్తితో ప్రచారం చేయించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రాక్షసి లాంటిదన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి రూ.92,500 సాయం

కేసముద్రం : ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వరాచారి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా వైద్యం కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో గురువారం రూ.92,500 సాయం అందించారు. కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్షుడు బీరం జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్, నోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, శాంతకుమారి, విజయసుశీల, యాదగిరి, ఫారుక్, రాజేందర్ పాల్గొన్నారు.

అప్రమత్తతతో సీజనల్ వ్యాధులకు చెక్

తొర్రూరు రూరల్ : ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టొచ్చని తొర్రూరు డివిజన్ పారామెడికల్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నాంచారిమడూరులో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు గురువారం నిర్వహించిన ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. మురికినీరు, చెత్తాచెదారం నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా దోమలు, ఇతర కీటక పురుగుల నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. కుష్టును ప్రారంభ దశలో గుర్తిస్తే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ విజయ్‌కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యాబోధనలో మెళకువలు పాటించండి

నర్సింహులపేట : విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయులు మెళకువలు పాటించాలని నోడల్ హెచ్‌ఎం శ్రీలత కోరారు. మండలంలోని నర్సింహులపేట సీపీఎస్, పిచ్చిరాంతండా ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆమె సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉత్తీర్ణత శాతం పెరిగేలా, పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని చెప్పారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పండుగలకు బీఆర్‌ఎస్ ప్రోత్సాహం

● ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉష



తొర్రూరు రూరల్ : తీజ్ వేడుకల్లో ఎర్రబెల్లి ఉష, తదితరులు

తొర్రూరు రూరల్ : పండుగలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు తెలిపారు. మండలంలోని అమర్‌సింగ్ తండ, బీముడు తండ, హెచ్చు తండల్లో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏటా గిరిజన తండాల్లో తీజ్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తీజ్‌తో భక్తిభావం పెంపొందుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు, తండాల సర్పంచ్‌లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని ఇస్లావత్తండా గ్రామపంచాయతీ పరిధిలోని బిచ్చతండాలో తీజ్ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లంబాడీ మహిళలు, యువతీ యువకులు ఆటపాటలతో నృత్యాలతో ర్యాలీగా బయల్దేరి స్థానిక పెద్ద చెరువులో గోధుమ నారు (తీజ్) బుట్టలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడారు. లంబాడీలకు తీజ్ పండుగ పవిత్రమైనదని తెలిపారు. పండుగ ఐక్యతకు ప్రత్యేకతగా నిలుస్తుందని చెప్పారు. సంస్కృతి. సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆకాంక్షించారు.

కేసముద్రం : మండలంలోని కల్వల గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో తీజ్ పండుగ నిర్వహించారు. విద్యార్థినులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపాస్, రవి, కిరణ్‌రెడ్డి, కవిత, శాంతికిరణ్, మంజుల, శ్రీను, హరి, తిరుపతిరావు, లలిత, సందీప్, పద్మారాణి, శివ పాల్గొన్నారు.

రైతుబంధు పేరుతో బీఆర్‌ఎస్ మోసం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాంచందర్‌రావు

దంతాలపల్లి : రైతుబంధు పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను మోసగిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇస్తూ వ్యవసాయ పరికరాలపై ఉన్న సబ్సిడీని ఎత్తివేసిందని తెలిపారు. 2014లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి 2019లో మళ్లీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం రామగుండంలో 6 వేల కోట్లతో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించిందని చెప్పారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎరువులపై ఇస్తున్న సబ్సిడీతోపాటు 6 వేల రూపాయలతో ఎకరాకు 21 వేల 400 వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు సెంటిమెంటుతో బీఆర్‌ఎస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకొస్తే సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని చెప్పారు. అనంతరం మండలంలోని దుబ్బతండా, మేఘ్యతండాలకు చెందిన 20 మంది యువకులు బీఆర్‌ఎస్ నుంచి చేరగా బీజేపీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, నియోజకవర్గ నాయకుడు ప్రభాస్, తాడ పూర్ణచందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్ : అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాల సమీపంలో యువకుడు మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని హైమ గార్డెన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. జీఆర్పీ డోర్నకల్ ఎస్సై కే.శ్రీకాంత్ కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాలోని రాశిమెట్ట గ్రామ శివారులోని కిషన్ నాయక్ తండాకు చెందిన పవార్ వసంతరావు కుటుంబం కొంతకాలంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలోని సాయి అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటోంది. వసంత్‌రావు కొడుకు మహేష్ (20) గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లగా ఉదయం 9.30 గంటల సమయంలో హైమ గార్డెన్స్ సమీపంలోని రైల్వే ట్రాక్ సమీపంలో యువకుడి మృతదేహం ఉందని డోర్నకల్ జీఆర్పీ పోలీసులకు సమాచారం అందింది. జీఆర్పీ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. స్థానికులు, మృతుడి బంధువుల సమాచారం మేరకు వివరాలను పరిశీలించారు. అనంతరం యువకుడి మృతదేహాన్ని ఖమ్మంకు చెందిన అన్నం సేవా ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. మహేష్ మృతిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

లయన్స్‌క్లబ్ వితరణ

బయ్యారం : మండలంలోని పందిపంపుల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్యాగులు, కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, ట్రెజరర్ కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల నిరసన

తొర్రూరు : కనీస వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయం ఎదుట మూతికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెల్తూరి మల్లేశం మాట్లాడారు. సర్వీసును క్రమబద్ధీకరించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు పి.కల్పన, రమేష్, రాధిక పాల్గొన్నారు.

సీఆర్టీల వేతన బకాయిలు చెల్లించాలి

మహబూబాబాద్ అర్బన్ : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీల వేతన బకాయిలు చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బలాస్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే టీపీటీఎఫ్ లక్ష్యం

నర్సింహులపేట : ఉపాధ్యాయుల, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడమే టీపీటీఎఫ్ లక్ష్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వంతడపల, రామన్నగూడెం, ముంగిమడుగు, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట, బీమ్లాతండా, కేజీబీవీ, తదితర పాఠశాలల్లో ఆ ఫెడరేషన్ మండల శాఖ అధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, క్రాంతికుమార్, రవీందర్, మోహన్, బాలాజీ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

‘రేషన్ దందాలో బీఆర్‌ఎస్ నాయకుడి హస్తం’

చిన్నగూడూరు : రేషన్ దందాలో బీఆర్‌ఎస్ నాయకుల హస్తం ఉందని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఆరోపించారు. మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న 18 బస్తాల రేషన్ బియ్యంపై 15 గంటలు గడచినా పోలీసులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్‌తోపాటు అక్రమానికి అండగా నిలుస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని తెలిపారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, వడ్లకొండ ఆదాం, దాసరి శ్రీను, గాడిపెల్లి జీవన్, బిక్కు, కిరణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మూడు సొసైటీలు గల్లంతు

ఖమ్మం వ్యవసాయం: రైతులు తీసుకున్న పంట రుణాల మాఫీ ప్రక్రియ మూడో విడతలో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) పరిధిలోని మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు గల్లంతయ్యాయి. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం బీరోలు, కూసుమంచి మండలం కల్లూరుగూడెం పీఏసీఎస్‌ల పేర్లు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆ సొసైటీలు ఏవి?

మూడో విడత రుణమాఫీ ప్రక్రియలో డీసీసీబీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా బయ్యారంతోపాటు ఖమ్మం జిల్లాలోని బీరోలు, కల్లూరుగూడెం సహకార సంఘాలు గల్లంతయ్యాయి. బయ్యారం సొసైటీకి సంబంధించి 2,766 మంది రైతులకు రూ. 6.55 కోట్లు రుణమాఫీ కావాల్సి ఉంది. ఇందులో 1,003 మంది రైతులకు రూ.1.61 కోట్లు మాఫీ కాగా, ఇంకా 1,763 మంది రైతులకు సంబంధించి రూ.5.04 కోట్లు మిగిలిపోయాయి. ఈవిషయమై డీసీసీబీ అధికారులు టెస్కాబ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అలాగే, పీఏసీఎస్‌ల చైర్మన్లు సైతం మూడో విడత రుణమాఫీ ప్రక్రియలో తమ సంఘాలను చేర్చాలని కోరారు. బయ్యారం పీఏసీఎస్ అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి తాజాగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు సమస్యను వివరించగా, ఆమె రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, టెస్కాబ్, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు.

సృజనాత్మక శక్తి పెంచేలా కథల పోటీ



విద్యార్థులతో కృష్ణమూర్తి, తదితరులు

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంచేలా టీటీడీ ఆధ్వర్యంలో ‘కథ చెబుతారా.. ఊ కొడతాం’ కార్యక్రమం చేపట్టి కథల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా పబ్లిక్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి, టీటీడీ ధర్మాచార్యులు ఇమ్మడి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని కథలు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కృష్ణమూర్తి మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేలా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు భారత, భాగవత, రామాయణ, పంచతంత్ర, నీతి కథల పోటీలు 10 ఏళ్లలోపు విద్యార్థులను మొదటి గ్రూపుగా, 10 నుంచి 15 ఏళ్ల వరకు వయస్సున్న విద్యార్థులను రెండో గ్రూపుగా విభజించి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ పోటీల నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీనియర్స్ విభాగంలో శ్రీవిద్య, బర్షత్, సాయి, శరణ్య, జూనియర్స్ విభాగంలో అక్షయ, శ్రీలక్ష్మీ ప్రసన్న, రక్షిత, తదితరులు బహుమతులు అందుకున్నారు. మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు, రెండో బహుమతిగా రూ.750, మూడో బహుమతిగా రూ.500లుతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు వాణి, శ్రీనివాసులురెడ్డి, రాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా, మండల సభ్యులు వెంబడి రవికుమార్, మాలోతు చంద్రశేఖర్, బొమ్మిడి వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

మహబూబాబాద్ : స్థానిక మున్సిపాల్టీ పరిధిలోని 22, 36వ వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో పెండింగ్ పనుల ఫ్లెక్సీలతో గురవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడారు. కోర్టు సెంటర్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు చేపట్టిన డ్రైనేజీలపై స్లాబ్ నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్ పలు వార్డులకు కేటాయించిన నిధులను నేటికీ మంజూరు చేయలేదని చెప్పారు. మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధి కోసం నాలుగేళ్ల క్రితం శిలాఫలకం వేసినా ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. పలు జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, నక్క నాగార్జున, శ్రావణ్, శ్రీకాంత్, శ్యామ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో ‘గృహలక్ష్మి’ మంజూరు చేయండి

దంతాలపల్లి : అర్హులందరికీ రూ.10 లక్షలతో గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామంటూ కాలయాపన చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించిందని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై అందని వారికి సైతం మంజూరు చేయాలని కోరారు. రాజకీయ ప్రలోభాలకు, అవినీతికి, అక్రమాలకు తావులేకుండా గృహలక్ష్మి అమలు చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న, నాయకులు బండపెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మంత్రి సత్యవతిరాథోడ్ తల్లికి ఘననివాళి



కురవి : రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ తల్లి గుగులోత్ దస్మి చిత్రపటానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, హరిప్రియ, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్లు అంగోత్ బిందు, బడే నాగజ్యోతి, తదితర ప్రముఖులు నివాళులర్పించారు. దస్మి సంవత్సరీకం గురువారం కురవి మండలంలోని గుండ్రాతిమడుగు (విలేజి) శివారు పెద్దతండాలో గురువారం నిర్వహించారు. దస్మి చిత్రపటానికి నాయకులు పూలు చల్లి నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి..

కొత్తగూడ : మండలంలోని గుంజేడు గ్రామానికి చెందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరాములు మృతదేహానికి ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి గురువారం నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చైర్‌పర్సన్ వెంట పార్టీ నాయకులు వేణు, నెహ్రూ, స్వామి, తదితరులున్నారు.

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

తొర్రూరు : కమ్యూనిస్టు నేత ముద్దం శ్రీనివాస్‌రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎంఎస్ఆర్ ట్రస్ట్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు విక్రమ్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మహేందర్, నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని బాల సదనంలో ఓ బాలిక అదృశ్యమైంది. హౌస్ మదర్ బైరి ఉమారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్సై విజయ్‌రాంకుమార్ గురువారం తెలిపారు.


మహిళా చైతన్యమే ప్రచారయాత్ర ధ్యేయం

మహబూబాబాద్ రూరల్ : కుటుంబాల బలోపేతం దిశగా మహిళలను చైతన్యవంతం చేయడమే ధ్యేయంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారయాత్ర జిల్లా కేంద్రానికి నేడు (శుక్రవారం) రానుందని బ్రహ్మకుమారి సుజాత తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆ విశ్వవిద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కుటుంబాన్ని బలోపేతం చేయడంలో మహిళలు పోషించే పాత్రపై దృష్టి కేంద్రీకరిస్తూ మహిళల మరింత సమర్థవంతంగా కుటుంబాలను చూసుకునే దిశగా ప్రచార యాత్ర సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు.

ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించాలి

మహబూబాబాద్ అర్బన్ : ఉపాధ్యాయులకు 20 శాతం ఐఆర్ ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కమిటీ మండల అధ్యక్షుడు సంజీవ, ప్రధాన కార్యదర్శి, శ్రీనివాస్, నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరి సేవాసమాజ్ అధ్యక్షుడిగా పండరినాథ్



డోర్నకల్ : స్థానిక మహేశ్వరి సేవాసమాజ్ నూతన అధ్యక్షుడిగా పండరినాథ్ లడ్డా ఎన్నికయ్యారు. స్థానిక బ్యాంక్ స్ట్రీట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రెటరీగా రాజేష్ లోయా ఎన్నికయ్యారు. ఏడాదిపాటు వారు పదవిలో కొనసాగనున్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

మహబూబాబాద్ రూరల్ : బీజేపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మానుకోట వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. బీజేపీ నేతలు ఆందోళన చేయగా పోలీసులు కేసులు నమోదు చేయగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య గౌడ్, జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ శర్మ, మల్లం యశ్వంత్ మహబూబాబాద్ కోర్టుకు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ది మల్లయ్య గౌడ్ మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఆయన సతీమణి ఈటల జమునపై బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు దాడి చేయడానికి ఖండిస్తూ మానుకోట పట్టణంలోని కోర్టు సెంటర్లో ఆందోళన చేశామన్నారు. బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసిన టౌన్ పోలీసుల విధానాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. కొందరు పోలీసులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

తొర్రూరు : అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిప్రతం అందించగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, నాయకులు సుంకరినేని కోటేశ్వర్‌రావు, సోమయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రాజునాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మునెందర్, నవీన్‌నాయక్, నరేష్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుక

దంతాలపల్లి : మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తండ చిన్నరామన్న, కొత్త అంతయ్య, గుండగాని లింగయ్య సర్వాయి పాపాన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో దంతాలపల్లి సొసైటీ అధ్యక్షుడు వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు చీకటి ఉప్పలయ్య, మండల ట్రస్ట్ చైర్మన్ కందునూరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : కేజీకేఎస్ నాయకులు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాగిపెల్లి వెంకన్న, శీలం సత్యనారాయణ పాల్గొన్నారు.

టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయాలని ధర్నా

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరనలో అసంపూర్తిగా ఉన్న టాయిలెట్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆ స్కూల్ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడారు. సర్పంచ్, కాంట్రాక్టర్ కుమ్మక్కై డబ్బులు దండుకుని వదిలేసారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు విజయ్, నిమ్మల సీష్మా, నాయకులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

పెద్దవంగర : బాలవికాస మండల కోఆర్డినేటర్ (ఎంసీ) ఆధ్వర్యంలో ఉప్పరిగూడెంలో శ్రీలక్ష్మి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య మాట్లాడారు. వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర గోవర్ధన్‌నాయక్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు వంద మందికి వైద్యపరీక్షలు నిర్వహించి జ్వరం వచ్చిన వారి నుంచి రక్త నమూనా సేకరించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కరుణాకర్, సర్పంచ్ మల్లయ్య, ఎంఎల్‌హెచ్‌పి సుమలత, సూపర్‌వైజర్లు రాధ కుమారి,పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

కేసముద్రం : ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో గురువారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు అనిల్‌కుమార్ ఆవులు, గేదేలకు గాలికుంటు నివారణ టీకా వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సీలం యాకయ్య, వైద్యసిబ్బంది మౌనిక, ప్రశాంత్, రాజేందర్ పాల్గొన్నారు.

పెట్రో వినియోగదారులకు బహుమతులు

నెహ్రూసెంటర్ : స్థానిక ఆర్టీసీ హెచ్‌పీసీఎల్ బంక్‌లో తమ వాహనాల్లో డీజిల్, పెట్రోల్ పోయించుకున్న వాహనదారులకు ఆర్టీసీ డీఎం జలగం విజయ్ గురువారం క్యాప్‌లు, కీచైన్‌లు బహుమతిగా అందజేశారు. ఆర్టీసీ బంక్‌లో నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



పెద్దవంగర : మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి యాకయ్య, పిండి శ్రీను ఇటీవల వరదల్లో కొట్టుకుపోయి చనిపోగా బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి వారి నివాసాలకు వెళ్లి గురువారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున సాయం అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, నాయకులు సుధాకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం

నెహ్రూ సెంటర్ : జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి అంబేద్కర్ సెంటర్‌లో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి మాట్లాడారు. విశ్వకర్మ వృత్తిదారుల కోసం సంక్షేమ రుణ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆరెందుల వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రెటరీ చిట్టిమల్ల రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి 4వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీల పంపిణీ

పెద్దవంగర : మండలంలోని బొమ్మకల్లు గ్రామంలోని 86 మంది జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వరంగల్‌కు చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధి, ఉపాధ్యాయులు భాస్కర్ గురువారం రూ.20 వేల విలువైన టై, బెల్ట్, బ్యాడ్జీలు అందజేశారు. పాఠశాలకు పోర్టబుల్ మైక్‌సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రహమాన్ మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.